TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 94 | గురువారం 21-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## నిజాలను ఎదుర్కొనే ధైర్యం కేసీఆర్‌కు ఉందా

- పది నెలలు కాలే దిగిపోవాల్నా? కేసీఆర్ ను నిలదీసిన రేవంత్
- పదేండ్లలో చేయలేని పనులు పది నెల్లోనే చేశాం
- ఎన్నికల్లో ఓడిపోయినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదు
- కేటీఆర్, హరీశ్ అభివృద్ధి అడ్డుకునే యత్నాలు
- తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుంది
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ
- వేములవాడ విజయోత్సవ సభలో ఉద్వేగ ప్రసంగం



**వేములవాడ, కరీంనగర్ : తాము అధికారంలోకి వచ్చి పదినెలల్లోనే పదవి దిగిపోవాల్నా.. వారి పదేండ్ల పాలనలో చేపట్టని అభివృద్ధిని పది నెలల్లోనే చేసి చూపించాం అని సీఎం రేవంత్ అన్నారు. బుధవారం వేములవాడ రాజన్నను దర్శించుకున్న తర్వాత జరిగిన సభలో ఉద్వేగంగా ప్రసంగించారు. రైతులకు రుణమాఫీ చేశామని కేసీఆర్ సభకు వస్తే లెక్కలు**

కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని సీఎం రేవంత్ అన్నారు. వేములవాడ విజయోత్సవ సభలో ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ హయాంలోనే సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించామన్నారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పనిచేసి ఉంటే సాగునీటి ప్రాజెక్టులు ఎందుకు పెండింగ్‌లో ఉంటాయని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజల కోసం పనిచేయలేదన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ కుమార్ రెండు సార్లు ఎన్నికయ్యారని, అయినా కరీంనగర్‌లో ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి ఒక్క కాంగ్రెస్ మాత్రమే కట్టుబడి ఉందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు అభివృద్ధిని అడ్డుకునేలా వ్యవహ రిస్తున్నారని విమర్శించారు.కేసీఆర్

మిగతా 2లో



## కేంద్ర మాజీ మంత్రి చిదంబరానికి ఊరట

**న్యూఢిల్లీ:** ఎయిర్సెల్ మ్యాక్సిస్ మనీలాండరింగ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత , మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరానికి ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై విచారణకు అనుమతిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం నిలిపివేసింది. సింగిల్ జడ్జి ధర్మాసనం ఈ మేరకు ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ కేసులో చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ ఛార్జిషీట్‌లు దాఖలు చేసింది. దీంతో ఆయనపై విచారణకు ట్రయల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఈ ఉత్తర్వులను నిలిపివేయాలంటూ చిదంబరం హైకోర్టును ఆశ్రయించగా, తాజాగా ఆయనపై విచారణను నిలిపివేసింది. చిదంబరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ ఒప్పందంలో పారిన్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు అనుమతుల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమం లోనే చిదంబరంతోపాటు ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ, ఈడీ రెండు వేర్వేరు ఛార్జిషీట్లను 2018 లో దాఖలు చేశాయి.

## సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు..

- రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోంది: చంద్రబాబు
- రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామన్న చంద్రబాబు
- రూ. 75 వేల కోట్లతో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని వెల్లడి
- అన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచుతామన్న సీఎం



వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను తయారుచేస్తామని చెప్పారు. రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు. ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచర్ తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని చంద్రబాబు చెప్పారు. రూ. 65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందని తెలిపారు. ఈ బయోగ్యాస్ తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో దారుణాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేరాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని... దోషులకు శిక్ష విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.రాష్ట్రంలో ఇప్పటికే 101 అన్న క్యాంటీన్లు ఉన్నాయని... భవిష్యత్తులో మరిన్ని క్యాంటీన్లను ప్రారంభి స్తామని చంద్రబాబు చెప్పారు. బుక్ చేసుకున్న

మిగతా 2లో

## చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ చర్చలు



**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం వియంతియేన్‌లో చైనా రక్షణ శాఖ మంత్రి డాంగ్ జున్‌తో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణ ప్రాంతాల నుంచి భారత్, చైనా సైన్యాలు తమ దళాలను పూర్తిగా ఉపసంహరించుకున్న కొన్ని వారాల తరువాత ఉభయ మంత్రుల మధ్య భేటీ జరిగింది. పది దేశాల ఏషియన్ బృందం, చర్చల భాగస్వాములు కొందరి సమ్మేళనం సందర్భంలో లావోస్ రాజధాని వియంతియేన్‌లో ఈ సమావేశం చోటు చేసుకుంది. 'రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లావోస్ వియంతియేన్‌లో చైనా రక్షణ శాఖ మంత్రి డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక సమావేశం జరిపారు' అని రాజ్‌నాథ్ సింగ్ కార్యాలయం 'ఎక్స్'లో తెలియజేసింది.భారత, చైనా దళాలు దాదాపు నాలుగున్నర సంవత్సరాల విరామం తరువాత దెమ్‌చోక్, దెప్సాంగ్ ప్రాంతాల్లో గస్తీ కార్యకలాపాలను తిరిగి మొదలుపెట్టాయి. ప్రధానంగా ఏషియన్ రక్షణ శాఖ మంత్రుల ప్లస్ (ఎడిఎంఎం ప్లస్) సమావేశానికి హాజరయ్యే నిమిత్తం రాజ్‌నాథ్ సింగ్ తన మూడు రోజుల పర్యటనను బుధవారం వియంతియేన్‌లో ప్రారంభించారు. పది దేశాల ఏషియన్, దాని ఎనిమిది చర్చల భాగస్వామ్య దేశాలు భారత్, చైనా, ఆస్ట్రేలియా, జపాన్, న్యూజిలాండ్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, రష్యా, యునైటెడ్ స్టేట్స్‌తో కూడిన వేదిక ఎడిఎంఎంప్లస్. ఎడిఎంఎంప్లస్ ప్రస్తుత అధ్యక్ష దేశం హోదాలో లావోస్ ఈ సమావేశానికి ఆతిథ్యం ఇస్తోంది.

## మాజీ ఎంఎల్ఏను ఉగ్రవాదిలా అరెస్ట్ చేస్తారా?:హైకోర్టు సీరియస్




**హైదరాబాద్:** లగచర్ల దాడి ఘటనలో కింది కోర్టు ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను క్వాష్ చేయాలంటూ మాజీ ఎంఎల్‌ఎ పట్నం నరేందర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై వాదనలు బుధవారం ముగిశాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. పోలీసుల రిమాండ్ రిపోర్టును పరిగణలోకి తీసుకున్న కొడంగల్ కోర్టు నిబంధనలకు విరుద్ధంగా రిమాండ్ విధించిందని ఈ ఉత్తర్వులను కొట్టి వేయాలని పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. నరేందర్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్ రావు వాదనలు వినిపించారు. పోలీసులు దాఖలు చేసిన మొదటి రిమాండ్ రిపోర్టులో పట్నం నరేందర్ రెడ్డి పేరు లేదని, నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా రెండో

మిగతా 2లో

## అగ్రరాజ్యాన్ని వణికిస్తున్న బాంబ్ సైక్లోన్

- కాలిఫోర్నియాతో సహా మూడు రాష్ట్రాలకు భారీ వరద ముప్పు
- కాలిఫోర్నియాతో సహా మూడు రాష్ట్రాలకు భారీ వరద ముప్పు
- శక్తివంతమైన సైక్లోన్ తో ఏకంగా 8 ట్రిలియన్ గ్యాలన్ల వర్షం
- కనీవిని ఎరుగని రీతిలో జలప్రళయం
- అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు హెచ్చరికలు



కాలిఫోర్నియా – అమెరికాకు 'బాంబ్ సైక్లోన్' ముప్పు పొంచి ఉంది. ముంచుకొస్తున్న తీవ్ర తుఫానుతో అనేక రాష్ట్రాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. బాంబ్ తుఫాన్ అగ్ర రాజ్యం అమెరికాను హడలెత్తిస్తోంది. అత్యంత శక్తివంతమైన సైక్లోన్ అనేక రాష్ట్రాలపై ప్రభావం చూపించనుంది . తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బలమైన గాలులు కారణంగా తీవ్ర ప్రళయం సృష్టించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. పలు రాష్ట్రాల్లో భారీ విలయం సృష్టించే అవకాశాలున్నాయని సమాచారం. కాలిఫోర్నియా సహా ఇతర రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. సుమారు 8 ట్రిలియన్ గ్యాలన్ల మేర వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటల వ్యవధిలోనే గణనీయంగా బలపడే తుఫానును 'బాంబ్ సైక్లోన్' అని పిలుస్తారు. తుఫాను తీరం చేరే సమయంలో హారికేన్ స్థాయిలో భీకర గాలులు వీస్తాయని, భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, పర్వత ప్రాంతాల్లో మంచు పడొచ్చని వాతావరణ శాఖ సూచించింది.దీని ప్రభావంతో కాలిఫోర్నియాతో పాటు ఇతర రాష్ట్రాల్లో సుమారు ఎనిమిది ట్రిలియన్ గ్యాలన్ల మేర వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా తుపాను ప్రభావంపై అంచనా వేయడానికి ప్రత్యేక వ్యవస్థను రూపొందించింది కాలిఫోర్నియా యూనివర్సిటీ . వరద ముప్పు ఉన్న ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు. కేటగిరి 4 పరిస్థితులు ఎదురుకానున్నాయని, దీని ప్రభావంతో దక్షిణ ఓరెగన్, ఉత్తర కాలిఫోర్నియాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో వరద ముప్పు ఉన్న ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని కూడా సూచించారు. నేటి నుంచి 72 గంటల పాటు రాష్ట్రంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయా రాష్ట్రాల గవర్నర్ లు ప్రజలను కోరారు."బాంబ్ సైక్లోన్" అనే పదాన్ని వాతావరణ శాస్త్రజ్ఞులు 1980లలో స్థాపించారు. వెచ్చని, తేమతో కూడిన ఉష్ణమండల గాలి కారణంగా ఈ తుఫాన్ బలపడుతుంది. బాంబ్ సైక్లోన్ అనే పదం బాంబోజెనిసిస్ నుంచి వచ్చింది. గంటల వ్యవధిలోనే తుఫాను బలపడే పరిణామాన్ని బాంబ్ సైక్లోన్‌గా పిలుస్తారు.

మిగతా 2లో

## ఢిల్లీ 'గూండాల రాజధాని'గా మారింది:సిఎం ఆతిశీ




న్యూఢిల్లీ: దేశ రాజధానిలో శాంతి భద్రతల పరిస్థితి 'క్షీణిస్తోంది' అని ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ బుధవారం ఆరోపించారు. ఆమె ఈ సందర్భంగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను నిశితంగా విమర్శించారు. ఢిల్లీ 'గూండాల రాజధాని'గా మారిందని ఆమె ఆరోపించారు. ఈశాన్య ఢిల్లీలోని సుందర్ నగరిలో క్రితం వారం హత్యకు గురైన 28 ఏళ్ల వ్యక్తి తల్లిదండ్రులను కలుసుకున్న అనంతరం ముఖ్యమంత్రి ఆ ఆరోపణలు చేశారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల నష్ట పరిహారం కూడా ఆతిశీ ప్రకటించారు. సుందర్ నగరిలో ఒక మహిళను వేధిస్తున్న ఇద్దరు

మిగతా 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
గురువారం 21 నవంబర్ 2024

# నిజాలను ఎదుర్కొనే ధైర్యం కేసీఆర్‌కు ఉందా

మాజీ సీఎం కేసీఆర్ గడీలను కూల్చేందుకు పాదయాత్ర చేశామని సీఎం అన్నారు. పదేళ్లలో కేసీఆర్ చేయలేని పనులను తాము చేసి చూపించామన్నారు. రాష్ట్రానికి రూ.ఏడు లక్షల కోట్లు అప్పులు మాత్రమే మిగిలచారని అన్నారు. తాము రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పదేళ్ల మీ ప్రభుత్వంలో చేసిన రుణమాఫీ 10నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన రుణమాఫీపై లెక్కలు చెబుతామన్నారు. నిరుద్యోగ సమస్యపై తెలంగాణ ఉద్యమం నడిచిందని పదేళ్ల మీ పరిపాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ప్రజాపాలన ఏర్పడి పది నెలల కాలంలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చామని, దమ్ముంటే ఎల్బీ స్టేడియంకు రావాలని 50వేల తలకాయలు చూపెడతానని లేకపోతే క్షమాపణ చెబుతానన్నారు.

కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల ప్రజాధనం వృధా చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ నుండి తన ఫామ్ హౌస్ కు ప్రత్యేకంగా కాలువ నిర్మించుకొని నీటిని తరలించుకుపోయారన్నారు. తెలంగాణలో పరిశ్రమలు పెట్టొద్దా ప్రజలకు చెప్పాలని, భూసేకరణ జరగకపోతే పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రౌడీ మూకలను పెట్టి కలెక్టర్ తో పాటు అధికారులపై దాడులు చేసిన హీనమైన చరిత్ర బీఆర్ఎస్ నాయకులదన్నారు. కుట్ర పన్నిన వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టమని ఊచలు లెక్క పెట్టాల్సి వస్తుందన్నారు. కొడంగల్ లో వేయి ఎకరాల భూమి సేకరణ చేస్తే కడుపు మంట వస్తుందా అన్నారు.అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు రావాలంటే ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందేనన్నారు. అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, రైతుల భూములు తీసుకునే ముందే భూముల విలువను మూడు రేట్లు పెంచాలని ఆదేశించామన్నారు. కొడంగల్ నియోజకవర్గం పై కేసీఆర్ కుటుంబం కక్ష కట్టిందన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి ఇప్పటికే వారి ప్రయాణ ఖర్చులకోసం 3700 కోట్లు రూపాయలు వెచ్చించామన్నారు. తెలంగాణను ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని, అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళు_న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సుమారు రూ.679 కోట్ల పనుల నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు రూ.5కోట్లు, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులకు రూ.11 కోట్ల 79 లక్షలు విడుదల చేశారు.

రూ.236 కోట్లతో మిడ్ మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

రూ.166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పోస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

వేములవాడ పట్టణంలో నూలు డిపో ప్రారంభం

రూ.47 కోట్ల 85 లక్షలతో మూల వాగు నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

రూ.42 కోట్లతో రుద్రంగి మండలంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

రూ.28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం

వేములవాడ పట్టణంలో రూ.కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, రూ.4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభోత్సవం

రూ.3 కోట్ల 80 లక్షలతో వేములవాడ పట్టణంలో మురుగు కాల్వ పనులకు శంకుస్థాపన

వీర్నపల్లిలో రూ.కోటితో పి.హెచ్.సి నిర్మాణం, మేడిపల్లిలో రూ.5





కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

సుమారు అరవై ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలితంగా తెలంగాణ ఆవిర్భావించిందని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం వేములవాడలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభలో పలువురు మంత్రులు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. రూ. 166 కోట్లతో వైద్య కళాశాల నిర్మించామని తెలిపారు. 4696 నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేశామని అన్నారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ%8% తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గతంలో మాటల ప్రభుత్వం, నేడు చేతల ప్రభుత్వం అని కొనియాడారు. దక్షిణ కాశీ రాజన్న ఆశీర్వాదంతో కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిందని చెప్పారు. పది నెలల కాలంలోనే 50 వేల ఉద్యోగాలు అందించామన్నారు. హైదరాబాద్ సుందరీకరణకు ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఆదిలాబాద్ నుంచి ములుగు వరకు రాష్ట్రం నలుమూలల అభివృద్ధి చేశామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తో వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని అన్నదాన సత్రానికి రూ. 35.25 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిరిసిల్ల నేతన్న కార్మికులకు ఉపయోగపడేలా నూలు బ్యాంకు ప్రారంభించామన్నారు. రాబోయే రోజుల్లో నేతన్న కార్మికుల ఉపాధి కోసం బృహత్తర ప్రణాళిక రూపొందిస్తామన్నారు. పెండింగ్ ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను ప్రాధాన్యతతో పూర్తి చేస్తామన్నారు.

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ మనందరి కష్టం ఫలితంగా ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. రాబోయే 4 సంవత్సరాలలో లక్ష కోట్లతో పేదలకు 20 లక్షల ఇండ్లు నిర్మిస్తామన్నారు. మిడ్ మానేరు నిర్వాసితులకు 236 కోట్లతో 4696 ఇండ్ల మంజూరు చేశామన్నారు. ధరణి రికార్డుల నిర్వహణను విదేశీ సంస్థ నుంచి ఎన్.ఐ.సి కు అప్పగించామని చెప్పారు. త్వరలో దేశానికే ఆదర్శంగా నూతన రెవెన్యూ చట్టం తీసుకువస్తామన్నారు.

%వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎగవేసిన బకాయిలు చెల్లిస్తూనే 30 సంవత్సరాల చిరకాల కోరిక నూలు డిపో ఏర్పాటు చేశామన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా, పావలా వడ్డీ పథకాలను చేనేత కార్మికులకు అమలు చేస్తున్నామని చెప్పారు. 365 రోజులు చేనేత కార్మికులకు పని కల్పించే సంకల్పం ప్రభుత్వం తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి చొరవతో ఐ.ఐ.హెచ్.టీ మంజూరు చేశామన్నారు. రాజన్న దయవల్ల దేశంలోనే అత్యధికంగా వరి పంట దిగుబడి చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేశామని తెలిపారు. ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడిగా ఇచ్చిన మాటను నేడు సీఎం రేవంత్ నెరవేర్చారు అన్నారు. నిరంతరం ప్రజలలో తిరిగే శ్రమ జీవి ప్రభుత్వ విప్ వేములవాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు.

# రెండు రాష్ట్రాల్లో ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

%మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. దీనితో ఎన్‌డిఎ, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ ఎన్నికల పోరుకు తెర పడినట్లయింది. ఝార్ఖండ్‌లో రెండవది, తుది విడత పోలింగ్ జరగగా, మహారాష్ట్రలో ఒకే దఫా ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం (23న) ప్రకటిస్తారు. రెండు రాష్ట్రాల్లో పోలింగ్ ఉదయం 7 గంటలకు మొదలు కాగా, మహారాష్ట్రలో సాయంత్రం 6 గంటలకు, ఝార్ఖండ్‌లో సాయంత్రం 5 గంటలకు ముగిసింది. అప్పటి వరకు జరిగిన పోలింగ్ ప్రకారం, మహారాష్ట్రలో 58.22 శాతం, ఝార్ఖండ్‌లో 67.59 శాతం పోలింగ్ నమోదైంది. అయితే, క్యూలలో నిల్చున్నవారికి వోటింగ్‌కు అవకాశం ఇవ్వడంతో పోలింగ్ శాతం స్వల్పంగా పెరగవచ్చు,మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగగా, 4136 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మహాయుతి కూటమిలో భాగంగా బిజెపి 149, ఏక్‌నాథ్ షిండే శివసేన 81, అజిత్ పవార్ సారథ్యంలోని



ఎన్‌సిపి 59 స్థానాల్లో పోటీ చేశాయి. ప్రతిపక్ష మహావికాస్ అఘాడి (ఎంవిఎ)లో కాంగ్రెస్ 101, ఉద్ధవ్ థాక్రే సారథ్యంలోని శివసేన (యుబిటి) 95, ఎన్‌సిపి (శరద్ పవార్) 86 స్థానాలకు పోటీ చేశాయి. ఇక ఝార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు గాను ఇండియా కూటమిలోని జెఎంఎం 43, కాంగ్రెస్ 30, ఆర్‌జెడి 6 స్థానాలకు పోటీ చేయగా సిపిఐ (ఎంఎల్) ఒక స్థానానికి అభ్యర్థిని నిలిపింది. బిజెపి 68, ఎజెఎస్‌యు 10, జెడి (యు) 2 సీట్లకు పోటీ చేయగా చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జెపి (ఆర్‌వి) ఒక సీటుకు అభ్యర్థిని నిలిపింది.

# జారండ్‌లో ఎన్డీఏకే విజయావకాశాలు

ఖనిజ సంపదకు నిలయమైన జారండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీఏ, 'ఇండియా' కూటములకు ప్రతిష్టాత్మకంగా మారాయి. 24 జిల్లాలు, ఐదు డివిజన్లు ఉన్న జారండ్‌లో 81అసెంబ్లీ స్థానాలున్నాయి. ఉత్తర భారత దేశంలోనే అధికంగా ఆదివాసీల ప్రాబల్యం ఉన్న రాష్ట్రం జారండ్. జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐఎమ్ఎల్ పార్టీలతో కూడిన 'ఇండియా' కూటమి, బిజెపి, ఎజెఎస్‌యు, జేడీ(యూ), ఎల్‌జిపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో పోటాపోటీగా తలపడ్డాయి. జారండ్‌లో ప్రస్తుతం జెఎంఎం నేతృత్వంలోని 'ఇండియా' కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై క్షేత్రస్థాయిలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ ఎగ్జిట్ పోల్ నిర్వహించింది.ఎగ్జిట్ పోల్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ జారండ్‌లో అధికారం చేపట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 81 శాసనసభ స్థానాలున్న జారండ్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ సీట్లు 41. బిజెపి (42 నుండి 48స్థానాలు), ఎజెఎస్‌యు (25), కాంగ్రెస్ (814), జెఎంఎం (1623), ఇతరులు (610) స్థానాలు పొందే అవకాశాలున్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలో తేలింది.పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాల ప్రకారం బిజెపి 42.1 శాతం, ఎజెఎస్‌యు 4.6 శాతం, కాంగ్రెస్ 16.2 శాతం, జెఎంఎం 20.8 శాతం, ఇతరులు 16.3 శాతం ఓట్లు పొందనున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ ఉండే అవకాశాలున్నాయి.రాష్ట్రంలో డివిజన్ల వారీగా పార్టీల బలాబలాలను అంచనా వేస్తే.. కొల్హాన్ డివిజన్‌లో



2019 ఎన్నికల్లో జెఎంఎం ఆధిక్యత సాధించగా, ప్రస్తుతం బిజెపి మెరుగ్గా కనిపిస్తున్నా 'ఇండియా' కూటమి ఇక్కడ గట్టి పోటీ ఇచ్చింది. బొగ్గు మైనింగ్ అధికంగా ఉండే నార్త్ చోటా నాగపూర్‌లో ఎస్సీ జనాభా అధికం. ఇక్కడ వామపక్షాలకు కొంత బలమున్నా, పట్టణ ప్రాంతాల్లో బిజెపికి సానుకూలంగా ఉంది. కుర్మి సామాజికవర్గం ఇక్కడ అధికంగా ఉండడంతో ఎజెఎస్‌యు కూడా బలంగానే ఉంది. సిపిఐఎంఎల్ ఇక్కడ కీలకం కావడంతో, ఈ ప్రాంతంలో రెండు కూటముల మధ్య గట్టి పోటీ ఉంది. సౌత్ చోటా నాగపూర్ రీజియన్‌లో రాజధాని రాంచీ కీలకం. ముండా, ఓరన్‌లో ఎస్టీలు, లోహార్‌గడ్‌లో ముస్లింలు, సిండేగాలో క్రిస్టియన్ల ప్రభావం ఉంది. రాంచీ, గుమ్లా జిల్లాలో బిజెపికి సానుకూలంగా ఉండగా, ఈ ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో పోటాపోటీగా ఉంది. ఓబిసిలు అధికంగా ఉండే పాలాం ప్రాంతంలో గతంలో బిజెపి మెరుగైన ఫలితాలు పొందింది. ఈ సారి కూడా అదే పునరావృత్తమయ్యే అవకాశాలున్నాయి. సంతాల పర్గాన ప్రాంతంలో గతంలో బిజెపికి అనుకూల ఫలితాలు రాలేదు.

ఈ సారి మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి.

ఎస్టీ సామాజికవర్గంలో సంతాల వర్గం కీలకం. సీఎం హేమంత్ సోరెన్, బిజెపి సీనియర్ నేత బాబులాల్ మరాండీ సంతాల వర్గానికే చెందిన వారు. ప్రస్తుతం ఈ సామాజికవర్గంలో బిజెపితో పోలిస్తే జెఎంఎంకు కొంత అనుకూలంగా ఉంది. ముండా సామాజికవర్గం బిజెపి వైపు ఉండగా, ఓరన్ సామాజికవర్గం బిజెపి, కాంగ్రెస్ మధ్య చీలిపోయి ఉంది. హెూ సామాజికవర్గం బిజెపికి అనుకూలంగా ఉంది. ఎస్సి సామాజికవర్గంలో పాశ్వాన్, బోక్తా వర్గాలు బిజెపికి అనుకూలంగా ఉండగా, చమర్ వర్గం 'ఇండియా' కూటమి వైపు ఉంది. ఓబిసిలో కుర్మి సామాజికవర్గం కీలకం. గతంలో వీరు జెఎంఎంకు అనుకూలంగా ఉండగా, ప్రస్తుతం ఎజెఎస్‌యు వైపు ఉన్నారు. మరో సామాజికవర్గం బనియా బిజెపి వైపు ఉన్నారు. యాదవులు ఎన్‌డిఎ, 'ఇండియా' కూటమి మధ్య చీలి ఉన్నారు. 14 శాతంపైగా ఉన్న ముస్లింలు, 4 శాతంపైగా ఉన్న క్రిస్టియన్లు 'ఇండియా' కూటమికి అనుకూలంగా ఉన్నారు. అగ్రవర్ణాల్లో బ్రాహ్మణులు, రాజపుత్రులు, కాయస్తులు బిజెపికి అనుకూలంగా ఉన్నారు.

# సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు..

వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ వరదల సమయంలో రూ. 500 కోట్ల విరాళాలు వచ్చాయని... తమ ప్రభుత్వంపై నమ్మకంతో దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని చెప్పారు.మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.

## మాజీ ఎంఎల్ఏను ఉగ్రవాదిలా అరెస్ట్ చేస్తారా?:హైకోర్టు సీరియస్

రిమాండ్ రిపోర్టులో నరేందర్ రెడ్డిని ఎ1గా చేర్చినట్లు పోలీసులు చెబుతున్నారని న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అధికారులపై దాడికి కుట్ర పన్నారని, ప్రజలను రెచ్చగొట్టినట్లు నరేందర్‌రెడ్డిపై కేసులు నమోదు చేశారని,దీనికి ఎలాంటి ఆధారాలు లేవని వాదించారు. దాడిలో పాల్గొన్న సమయంలో సురేశ్‌తో నరేందర్ రెడ్డి వందల సార్లు ఫోన్ మాట్లాడారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని, 71 రోజుల వ్యవధిలో 84సార్లు మాట్లాడినట్లు పోలీసులు ఇచ్చిన నివేదికలోనే ఉందన్నారు. పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని కుటుంబ సభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. సుప్రీం తీర్పులు కింది కోర్టు పరిగణలోకి తీసుకోలేదని, అరెస్ట్ గ్రౌండ్స్ చూడకుండానే నరేందర్ రెడ్డికి న్యాయస్థానం రిమాండ్ విధించిందని న్యాయవాది వివరించారు. పోలీసులు కోర్టును సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. తమకు కావాల్సిన విధంగా రాసు కొని కన్ఫెషన్ రిపోర్టుగా చూపిస్తున్నారని కోర్టుకు నివేదించారు.

బిఆర్ఎస్ నేత ఆదేశాల మేరకు అలజడి సృష్టించడానికే దాడికి పాల్పడినట్లు నరేందర్‌రెడ్డి వాంగ్మూలం ఇచ్చారని పోలీసులు పేర్కొనడంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఈ మేరకు నరేందర్ రెడ్డి, సంబంధిత కోర్టుకు అఫిడవిట్ కూడా సమర్పించారన్నారు. ఫార్మా విలేజ్ కోసం భూసేకరణ చేపట్టే విషయాన్ని పట్నం నరేందర్ రెడ్డి బహిరంగంగా వ్యతిరేకించడంతో పాటు ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ హైకోర్టుకు వెల్లడించారు. ప్రభుత్వంలో అస్థిరత సృష్టించాలన్నదే నరేందర్ రెడ్డి కుట్ర అని ఆయన వాదించారు. కేసు దర్యాప్తు దశలో ఉందని, ఇప్పుడు నరేందర్ రెడ్డి పిటిషన్‌ను అనుమతిస్తే విచారణపై ప్రభావం చూపిస్తుందని పిపి వాదించారు. నరేందర్ రెడ్డి అరెస్ట్ చేసిన తీరును హైకోర్టు తప్పుపట్టింది. అతను ఏమైనా టెర్రరిస్టా అని సీరియస్ అయింది. మాజీ ఎంఎల్ఏను కెబిఆర్ పార్కు వద్ద ఓ ఉగ్రవాదిలా అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ప్రశ్నించింది. ఆయన ఏమైనా అజ్ఞాతంలోకి వెళ్లాడా? అని పిపిని న్యాయమూర్తి అడిగారు. దాడికి గురైన అధికారులకు తగిన గాయాలేమో స్వల్పంగా ఉన్నట్లు వైద్యులు నివేదిక ఇచ్చారని పోలీసులేమో తీవ్ర గాయాలుగా పేర్కొంటున్నారని హైకోర్టు తప్పుపట్టింది. లక్ష్మణ్, దేవేందర్, హన్మంత్ ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా నరేందర్ రెడ్డిని ప్రధాన నిందితుడిగా చేర్చినట్లు పోలీసులు పేర్కొంటున్నారని, ఆ ముగ్గురి వాంగ్మూలాలు కోర్టుకు సమర్పించాలని పిపిని కోర్టు ఆదేశిస్తూ తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు పట్నం నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలు నుంచి కస్టడీ పటిషన్ నిమిత్తం కొడంగల్ కోర్టుకు తీసుకెళ్లారు. నరేందర్ రెడ్డిని కొడంగల్‌కు తీసుకువస్తున్నారన్న సమాచారంతో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున కోర్టు వద్దకు చేరుకున్నారు. పట్నంకు మద్దతుగా సిఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్నం సతీమణి సహా కుటుంబ సభ్యులు సైతం ఆయనను చూసేందుకు కోర్టుకు వచ్చారు. కొడంగల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు ఆయనను హాజరు పరిచారు. కస్టడీ పిటిషన్‌పై ఇరువర్గాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును ఈనెల 22కు రిజర్వ్ చేశారు. అనంతరం పట్నం నరేందర్‌రెడ్డిని తిరిగి చర్లపల్లి జైలుకు తరలించారు.

అన్నదమ్ములను హతుడు, అతని బంధువు నిలువరించి, మందలించిన కొన్ని నిమిషాలకు ఆ అన్నదమ్ములు శుక్రవారం రాత్రి అతనిని మెడపై కత్తి వేటు వేశాడు. హత్య అనంతరం నిందితులు ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు.

## ఢిల్లీ 'గూండాల రాజధాని'గా మారింది:సిఎం ఆతిశీ

'ఢిల్లీ గూండాల రాజధానిగా మారింది. నేరగాళ్లు, దోపిడిగాళ్లు, గూండాలకు భయం అనేదే లేదు. తాము కాల్పులు జరపవచ్చునని, ఎవరో ఒకరిని చంపవచ్చునని, ఎవరో ఒకరిని కత్తితో పొడవవచ్చునని వారు భావిస్తుంటారు. కానీ పోలీసులు ఏమీ చేయడం లేదు. ఢిల్లీలో శాంతి భద్రతల తన పరిధిలోకి వస్తున్నప్పుడు ఢిల్లీ ప్రజల కోసం ఏమి చేయబోతున్నారని ఈ దేశ హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా నుంచి తెలుసుకోగోరుతున్నాను. శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తోంది. దోపిడీలు, హత్యలు ప్రతి రోజుల జరుగుతున్నాయి. అయితే, హెూమ్ శాఖ మంత్రికి ఎన్నికల ప్రచారం మినహా వేరే పని ఏమీ లేదు' అని ఆతిశీ ఢిల్లీలో విలేకరులతో అన్నారు.

## అగ్రరాజ్యాన్ని వణికిస్తున్న బాంబ్ సైక్లోన్

ముఖ్యంగా 24 గంటల వ్యవధిలో కనీసం 24 మిల్లీబార్లు అంతకంటే ఎక్కువ మేర వాతావరణ పీడనం పడిపోవడాన్ని ఈ తరహా సైక్లోన్‌గా పరిగణిస్తారు. హరికేన్ స్థాయిలో గాలులు వీయడంతో పాటు భారీ స్థాయిలో వర్షపాతం నమోదవుతుంది. కాగా ఈ బాంబ్ సైక్లోన్ మంగళవారం–గురువారం మధ్య సమీపించే తుఫాను 24 గంటల్లో 50 నుంచి 60 మిల్లీబార్‌ల వరకు పీడనం తగ్గుతుందని సూచించారు. సోమవారం రాత్రి 1000 మిల్లీబార్లకుపైగా ప్రారంభమైన ఈ పీడనం మంగళవారం రాత్రికి 950 మిల్లీబార్లకు దిగువకు పడిపోయింది. మరింత పడిపోవడతో ఏకంగా 8 ట్రిలియన్ గ్యాలన్ల వర్షం ఏకదాటిగా పడుతుందని చెబుతున్నారు.

## రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు



ఉక్రెయిన్‌పై యుద్ధానికి మద్దతుగా రష్యాకు సైనిక సహాయం అందిస్తున్న ఉత్తర కొరియా ఆ దేశానికి మరిన్ని ఆయుధాలను పంపించింది. ఇటీవల అమెరికా తయారీ క్షిపణులను రష్యాపై ఉక్రెయిన్ ప్రయోగించిన అనంతరం ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది.ఇప్పటివరకు 13 వేలకు పైగా ఆయుధ కంటైనర్లను పంపినట్టు గత నెలలో నేషనల్ ఇంటెలిజెన్స్ సర్వీస్ వెల్లడించింది. ఇప్పటికే 10 వేల మందికి పైగా సైనికులను రష్యాకు పంపించింది. ఇటీవల అదనపు ఫిరంగి వ్యవస్థను కిమ్ ప్రభుత్వం అందజేసిందని దక్షిణ కొరియా స్పై ఏజెన్సీ వెల్లడించింది. తాజాగా 170 గన్‌లు, 240 రాకెట్లను తరలించినట్టు వెల్లడించింది.

## ఆర్జీయూకేటీలో ఇంజనీరింగ్ ఫిజిక్స్ పై సదస్సు

### ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించిన వీసీ ప్రొ. గోవర్ధన్



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 20 :**ఆర్జీయూకేటీ బాసర ఫిజిక్స్ డిపార్ట్మెంట్ -నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ రీసెర్చ్, చండీగఢ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ఫిజిక్స్ పై రెండు వారాలపాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఇంజనీరింగ్ విద్య లో ఫిజిక్స్ పాత్ర ప్రధాన భూమిక వహిస్తుందని తెలిపారు. అధ్యాపకులు తమ తమ రంగాలలో అత్యాధునిక సాంకే తికతలతో తమను తాము అప్డేట్, అప్గ్రేడ్ చేసుకోవా లని పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలందించగలరని, భవిష్యత్తులో అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. సిమ్యులేషన్ టూల్స్, ప్రపోజల్ రైటింగ్, మాన్యుస్క్రిప్ట్ రైటింగ్, ఫిజిక్స్లో ఎఐ టూల్స్, క్రిస్టలోగ్రఫీ, మాగ్నెటిక్ మెటీరియల్స్ వంటి కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఈ సదస్సులో చర్చించడం వల్ల విద్యార్థులకు, ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.సదస్సు లక్ష్యా న్ని కన్వీనర్ డాక్టర్ చాంద్ రాకేష్ రోషన్ వివరిస్తూ నీట్ నిపుణులచే ఉపన్యాసాలు చర్చలు ఉంటాయని తెలిపారు. అడ్వా న్సింగ్ సైన్స్ త్రూ సిమ్యులేషన్ కంప్యూటేషనల్ మెథడ్స్ ఇన్ మెటీరియల్స్ సైన్స్ అండ్ ఫిజిక్స్ అనే అం శంపై డాక్టర్ చాంద్ రాకేష్ రోషన్ నిపుణుల చర్చ చేశా రు. ఈ కార్యక్రమంలో ఏవో రణధీర్ సాగి, డాక్టర్ దేవరా జు, హెఓడి ఫిజిక్స్, వివిధ విభాగాల అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థి



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 20 :**మండల కేంద్రమైన ముధోల్ లోని సాంఘిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన ఎం. బాలరాజు అనే విద్యార్థి జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చల్లా నర్సింహా రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్. టి. ఆర్. స్టేడియంలో ఇటీవల జరిగిన బేస్ బాల్ పోటిల్లో తన ప్రతిభను చాటాడు.జాతీయ స్థాయి పోటీలు డిసెంబర్ 2 నుండి 6 వరకు న్యూ ఢిల్లీలో జరగనున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున తమ విద్యార్థి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దేవోజీ శ్రీకాంత్, సంజీవ్, ఉపాధ్యాయులు షిందే లక్ష్మణ్, వెంకటేష్, సురేష్ విద్యార్థిని అభినందించారు. రాబోయే పోటీలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.

## బౌద్ధుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లండి

### ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి వినతి



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 20 :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బౌద్ధుల డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని చెన్నూరు ఎమ్మెల్యే జి వివేక్ వెంకటస్వామి ని భారతీయ బౌద్ధమహాసభ ప్రతినిధులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఒకటి డిసెంబర్ హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే మాలల సింహ గర్జన సభకు మాలలు తమ ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవడం కొరకు సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివేక్ వెంకటస్వామి చెప్పడం జరిగింది. అదేవిధంగా మరొక ముఖ్యమైన విషయం భారతీయ బౌద్ధ మహాసభ ఉత్తర తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బౌద్ధుల యొక్క డిమాండ్స్ ను వివేక్ వెంకట స్వామి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించి పరిష్కరించాలని కోరడం జరిగింది. ఆయన అందుకు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధమసభ ఉత్తర తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ప్రభాకర్ గడ్పాలే, ప్రధాన కార్యదర్శి రత్న జాడే ప్రజ్ఞా కుమార్, సంస్కార్ విభాగం కార్యదర్శి మెట్టు గంగాధర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏ రాజేశ్వర్, టీఎస్జీవో అధ్యక్షులు వెలుమల ప్రభాకర్, డి రాములు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఈవో గోవిందరాజు సస్పెండ్




**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 20 :**సర మేజర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి గోవిందరాజు ను సస్పెండ్ చేసినట్లు బాసర ఎంపీడీవో అశోక్ కుమార్ తెలిపారు. ఇటీవలే తను విధులను సక్రమంగా నిర్వహించకపోవడం తో జిల్లా డిఎల్ పి ఓ విచారణ చేపట్టి సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. మెజర్ గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో గా ఎంపీఓ గా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తు న్న గంగా సింగ్ ను నియమించినట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు.

## దేవస్థాన రాజగోపురం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 20 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి లో శ్రీ సీతారామ చంద్ర స్వామి శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన రాజగోపురం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవారాధనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఆ సీతారామచంద్ర స్వామి యొక్క ఆశీస్సులు చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు శ్రీశైలం గౌడ్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గుబావి హనుమంతరావు, బూర్గుబావి సత్యనారాయణ, బి శివకుమార్, డప్పు నరేందర్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ప్రజలు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రిపుర యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి



వార్తలు రాస్తే దాడులు చేస్తే సహించేది లేదు
స్పష్టం చేసిన టియుడబ్ల్యూజె అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 20 :** విలేకరుల పై దాడులకు పాల్పడిన త్రిపుర నిర్మాణసంస్థ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజె-ఐ జె యు ) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం దుందిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. త్రిపుర నిర్మాణ సంస్థ దుండిగల్ మున్సిపాలిటీ లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై దిశ దినపత్రిక లో వరుస కథనాలు ప్రచురించారు. ఇందుకు స్పందించిన దుండిగల్ తహసీల్దార్ మతిన్ తన సిబ్బంది తో కలిసి ఫీల్డ్ విజిట్ చేసేందుకు మంగళవారం వెళ్లారు. ఆయన తో పాటు కొందరు విలేకరులు ఆ ప్రాంతానికి వెళ్లారు. అక్కడికి వెళ్లిన దిశ విలేకరి మద్దయ్య ను చుసిన త్రిపుర యాజమాన్యం రెచ్చిపోయి వాన్ని కొట్టండంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో అక్కడే ఉన్న పలువురు వ్యక్తులు దాడులకు తెగబడి పిడిగుద్దు లు గుద్దారు. అక్కడే ఉన్న తహసీల్దార్ కల్పించుకొని దాడులకు పాల్పడుతున్న వారిని అడ్డుకున్నారు. దీంతో బాధితులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తహసీల్దార్ సమక్షంలో నే జర్నలిస్టులపై దాడులకు దిగడం దారుణమన్నారు. చెరువులను, కుంటలను కబ్జాలు చేస్తూ వెలుగులోకి తీసుకువచ్చిన విలేకరుల పై పక్కా ప్రణాళిక తోనే దాడిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన దుండిగల్ సిఐ సతీష్ వెంటనే కేసు నమోదు చేశామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దిశ జిల్లా బ్యూరో రవి చందర్, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక వెంకట్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి. సాయిబాబా, జర్నలిస్టులు రాందేవ్, లింగస్వామి, రాజు, రామకృష్ణ రెడ్డి, రాజేందర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## 7 కోట్ల రూపాయలతో నిర్మించిన మూడవ ఐల్యాండ్ ను ప్రారంభించిన మంత్రులు






**- రాష్టాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం**
**-పర్యాటక ప్రాంతాలలో పర్యటించి మానసిక ఉల్లాసాన్ని పొందండి**
**- ఇప్పుడు మూడో ద్వీపం ( ఐలాండ్ ) అందుబాటులోకి వచ్చింది**

ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తు న్నారని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసు కుంటున్నామని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యా టకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లక్నవరం జలాశయంలో రూ. 7 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన మూడో ద్వీపాన్ని (ఐలాండ్ ను) ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచలనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం పర్యా టక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు ఉండటం పాటు దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర ఇక్కడి జిల్లాకు గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రదే శాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులకు పెద్దపేట వేస్తున్నామని పేర్కొన్నారు.ఐలాండ్ అనుభూతి పొందేందుకు అండమాన్, మాల్దీవులు లాంటి సుదూర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో కూడా ఇలాంటి ఓ అందమైన టూరిజం స్పాట్ ను పర్యా టకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రసిద్ధ పర్యా టక ప్రాంతాలైన మాల్దీవులు, శిమ్లా, మున్నార్ వంటి ప్రాంతాలను తలపించేలా ఈ ద్వీపాన్ని సుందరీకరించా రని చెప్పారు.చూసినంత దూరం నీరు,చుట్టూ పచ్చని కొండలు మధ్యలో 12 దీవులతో ప్రకృతి అందాలను కలబోసుకున్న లక్నవరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నా యని తెలిపారు.దేశంలో ఎక్కడి లేని విధంగా మన రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఇక్కడి ఐలాండ్ ప్రాంతాలు చెప్పు దగ్గరిగా ఉన్నాయని అన్నారు. లక్నవరం సరస్సులో 12 ద్వీపాలు ఉండగా ఇప్పటికే రెండు ద్వీపాలలో కాటేజ్ ల నిర్మాణం పూర్తి పూర్తి చేయగా మూడవ ద్వీపంలో చూడముచ్చటగా కాటేజ్ ల నిర్మాణం పూర్తి చేయగా దానిని నేడు అంకురార్పణ చేస్తున్నామని అన్నారు. ఫ్రీకోట్స్ సంస్థ మూడు ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నిర్మాణ పనులు పూర్తి చేశారని,ఐదు సంవ త్సరాల పాటు సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యాటకులకు వసతులు కల్పిస్తారని అన్నారు.వచ్చే ఆదాయంలో సంస్థ వారు పర్యాటక శాఖకు పదిహేను శాతం నిధులు ఇస్తా రని, ఐదు కాటేజీల వద్ద కాటేజీల ముందు అనుసంధానం చేస్తూ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి డబ్బులను వృధా ఖర్చు చేసుకోకుండా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఉల్లాసాన్ని పొంది తమ ఆయుష్షును పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను బలోపేతం చేయ డానికి కేంద్ర ప్రభుత్వాని 250 కోట్ల రూపాయలు కేటాయిం చాలని విన్నవించడం జరిగిందని, హైదరాబాదులో ముఖ్యమంత్రి మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్న విధంగానే రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సుందరీకరణ చేయ డానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రతి ఒక్కరి జీవితం చిన్నదని సంపాదనే ద్యేయంగా కాకుండా పకృతి అందాలను వీక్షించి మనసుకు ఉల్లాసం కలిగించాలని అన్నారు. లక్నవరం అటవీ ప్రాంతంతో కూడి ఉండటంతో పాటు గుట్టలు, ఎటు చూసినా నీటి ప్రాంతం నీటి ప్రాంతా ల్లో ద్వీపాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయన న్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ 100 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యటించిన ప్రతి ఒక్కరికి 30 శాతం ఆయుష్ పెరుగుతుందని అన్నా రు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పర్యాటకులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు.పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో పర్యాటక ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలే దని, పిపిబి మాడల్ తరహాలో పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దామని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రారంభం కాను న్న పార్లమెంటు సమావేశాలలో పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు పోతానని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, సంబంధిత అధి కారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొ న్నారు.

## రైతులను మిల్లర్లును ఇబ్బంది పెడితే కొనుగోలు కేంద్రాలపై చర్యలు తీసుకుంటాం



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ముందు ఎఫ్ ఏ క్యూ నాన్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించి నాన్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అట్టి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు గాని బఫర్ గోదాముల కు గాని తరలించగలరు. నాన్యత ప్రమాణాల ప్రకారం లేని ధాన్యాన్ని కొనుగోలు చేసి అటు రైతులకు ఇటు మిలర్లకు ఇబ్బందులకు గురి చేస్తే అట్టి కొనుగోలు కేంద్రం నిర్వాహ కులపై చర్య తీసుకొనబడును. అదేవిదంగా రైస్ మిల్లర్లు మరియు బఫర్ గోదాం ఇన్చార్జీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించి దిగుమతి చేసుకోగలరని ఆదేశించనైనది. అదేవిధంగా రైస్ మిల్లర్లు కానీ బఫర్ గోదాం ఇన్చార్జిలు కానీ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన నాన్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని ఎటువంటి తూకంలో కోత విదంచకుండా దిగుమతి విషయంలో రైతులకు మరియు కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా తప్పనిసరిగా దించుకోవలెను లేనిచో అట్టి వారిపైన కఠిన చర్యలు తీసుకోబడును. మరియు క్రిమినల్ కేసులు పెట్టబడునని ఆదేశించనైనది.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
గురువారం 21 నవంబర్ 2024

# ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆగం చేసిండ్లు



**- ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలే**

**- పథకాల అమలులో మ్యానీఫెస్టో కమిటి చైర్మన్ విఫలం**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని ( మన వెలుగు ) నవంబర్ 20 :**సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులవి 420మాటలేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాల్లో బాగంగా పలిమెల మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ఇంటింటికి తిరిగి సంతకాలు పెట్టి మరీ ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను ఆగం చేశారని ఆయన అన్నారు. వంద రోజులు పూర్తియిపోయి ఏడాది కావస్తున్నా ఆరు గ్యారెంటీలో ఒక్క మహిళల ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా అని ఆయనప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటి అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజలు నమ్మి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే వాళ్లను దగా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానీఫెస్టో కమిటి చైర్మన్గా ఉన్న మంథని ఎమ్మెల్యే పథకాల అమలులో విఫలం అయ్యారని, ఆనాడు కేవలం అధికారం, పదవుల కోసమే చూశారే తప్ప పేద ప్రజల సంక్షేమంపై ఆలోచన చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అబద్దాలు అని, గృహజ్యోతి పేరు మీద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని చెప్పి ప్రజలను మోసం చేశారు అని, మళ్లీ బిల్లు లు వస్తున్నాయని, కరెంటు సక్రమంగా ఉండడం లేదని ప్రజలు చెప్తున్నారని అన్నారు, సన్నరకం ధాన్యంకు బోనస్ అంటూ రైతును మభ్యపెడుతున్నారని, ఇప్పటి వరకు రైతురుణమాఫీ వంద శాతం చేయలేదన్నారు. తెలంగాణాలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామంటూ మహారాష్ట్రలో ప్రచారం చేస్తున్నారని, ఇక్కడి తరహాలోనే మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు ఇచ్చిన హామీలను మర్చి విజయోత్సవాలు జరుపుకోవాలని చూస్తున్నారని, అందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బీసీల సమరభేరి సభను విజయవంతం చేయండి

**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ ముదిరాజ్**

**-బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ**

**- కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు**



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**జగిత్యాల జిల్లా కేంద్రంలోని కౌండిన్య హాల్లో బుధవారం జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకట్ ముదిరాజ్ ఈనెల 25న హైదరా బాదులోని రవీంద్ర భారతిలోజరిగేబీసీలసమరభేరి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు,అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీల సమస్యల గురించి ఏర్పాటు చేసిన సమర భేరి కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయగ లని, కోరారు. దేశంలో 70 శాతం కలిగిన బీసీలకు కేవలం 2000 కోట్ల బడ్జెట్ కేటాయించడం బీసీలను అలగదొక్కే కార్యక్రమంలో ఒక భాగం అన్నారు. 70 కోట్ల జనాభాకు కేంద్రంలో ఒక వెనుకబడిన తరగతుల మంత్రి శాఖను ఏర్పాటు చేయాలన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు హైదరాబా దులో జరిగే ఈ సమరభేరి కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా లోని అన్ని కుల సంఘాల ప్రజలు హాజరుకావాలని రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,టి.నందగోపాల్ చిగుర్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అవారిలత, కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కుగంగాధర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచంద ర్, విద్యార్థిసంఘంజిల్లాఅధ్యక్షులు,దండుగుల వంశీ, జిల్లామహిళా సంక్షేమ సంఘం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లిమల్లీశ్వరి,పట్టణాధ్యక్షుడు రాపర్తిరవి, కోటగిరి రాజేష్,చిలుక రాజలింగం,యూత్ కోఆర్డినేటర్ హృషి కేష్,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలి



**- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు**

**సూర్యాపేట ( మన వెలుగు ) నవంబర్ 20 :** డిసెంబర్ 3 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగా తమ సంఘం నిర్వహించ తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డిజిపికి లేఖ రాసినట్లు భారత వికలాం గుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూ రు ఎస్ మండలం కందగట్ల గ్రామంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికా రంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తా మని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తా మని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016ను సమర్థవంతంగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభయ అస్త్రం మేనిఫెస్టోలో 29వ అంశంలో పేర్కొన్న నాటి పీసీసీ అధ్యక్షుడు నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న వికలాంగుల సమాజానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా వికలాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగానే డిసెంబర్ 3 అంతర్జాతీయ ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత ధోరణిలో తమ సం ఘం ఆమరణ నిరాహార దీక్షకు దిగుతున్నందున తమ దీక్షకు అనుమతి ఇవ్వాలని డిజిపి కి లేఖ రాసినట్లు వెల్లడించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిజిపి తమ దీక్షకు అనుమతి ఇచ్చిన ఇవ్వకున్నా శాంతియుత ధోరణిలో ప్రజాస్వామ్యబద్ధంగా తమ దీక్షను కొనసా గిస్తామని తమ దీక్షను భగ్నం చేసేందుకు ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముదిగొండ తరహా తమపై కాల్పులు జరిపిన హక్కుల సాధనకై ఎదురొడ్డి పోరాడేందుకే తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు సంఘం జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం నాయకులు గోగుల శేఖర్ రెడ్డి ఆరూరి బాబు అల్వాల రమేష్ గుమ్మ దేల్లి ఆంజనేయులు దారావత్ లచ్చు జక్కరి నర్సమ్మ భూతం వెంకటమ్మ పోల్దాస్ బిక్షవమ్మా శ్రీరాముల లక్ష్మ య్య ఎల్లబోయిన ఆలియమ్మ దొడ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తే ముందస్తు అరెస్టులు ఉండవు

**- అబద్ధాల ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలి**




**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 20 :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సంద ర్భంగా మేడిపల్లి మండలం లోని టిఆర్ఎస్ బిజెపి నాయ కులతోపాటు సర్పంచ్ లను, రైతు నాయకులను ముంద స్తు అరెస్టు ను ఖండిస్తూ మేడిపల్లి మండల స్థాయి, నాయ కులు రైతులు సామాన్యుల ఓట్లతో గద్దెనెక్కి ఆరిగోసా పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమా జానికి క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి వేములవాడ పర్యటన సందర్భంగా మేడిపల్లి పోలీసుల ముందస్తు అరెస్టులను ఖండిస్తూ మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేసి బిల్లులు అడిగిన సర్పంచుల పై అక్రమ కేసులకు ప్రభుత్వం రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదని.. గద్దెనెక్కి పది నెలలు పూర్తి కావస్తున్న పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని..అలాగే కొత్తగా ఎంతమందికి పెన్షన్ మంజూరు చేశారు చెప్పాలని.పెంచి ఇస్తానన్న పెన్షన్ల సంగతి ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేస్తే ఇలా ముందస్తు అరెస్టులు చేయాల్సిన అవసరం లేదని అన్నారు,ఎన్నికలకు ముందు దేవుడిపై ప్రమాణం చేసి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా హామీలను అమలు చేయడంలో విఫలమైన ముఖ్యమంత్రి నీ ముందు అరెస్టు చేయాలని బిజెపి బి ఆర్ ఎస్ నాయ కులు, రైతు ఉద్యమకారులు డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న వారిని అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు.రైతు ప్రభుత్వం అంటూనే ప్రశ్నించిన రైతులను, నాయకులను అక్రమ కేసులు నమో దు చేస్తూ అరెస్టు చేయడం ఏంటని. రైతు సంక్షేమం అంటూనే అధికారంలోకి వచ్చాక..రాక్షస ప్రభుత్వంగా మారిందని.రాబోయే రోజుల్లో ప్రజలు, రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, బి ఆర్ ఎస్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్ రావు,కాచర్ల సురేష్,అన్నడి జలపతి రెడ్డి,తొగరి లక్ష్మీ పతి,సత్యనారాయణ,ఈర్నాల సంపత్ కుమార్,సురకంటి నారాయణరెడ్డి,మకిలి దాస్,బత్తుల రమేష్,పల్లి నరస య్య,మామిడి ధర్మారెడ్డి,ముంజ శ్రీనివాస్,కాటిపల్లి జగన్ రెడ్డి,ద్యావన పెల్లి అభిలాష్,నల్ల గంగారెడ్డి,దేశవేని కృష్ణ మేడిపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జైనథ్ లో కన్నుల పండవగా స్వామి వారి రథోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన కంది శ్రీనివాస రెడ్డి**



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**ఆదిలాబాద్ జిల్లా జైనథ్ లో కొలువైన లక్ష్మీ నారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.బుధవారం సాయంత్రం జరిగిన రథోత్సవ కార్యక్రమానికి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు . ఆయన భక్తులకు అభివాదం చేస్తూ రథం ముందు నడిచారు.డప్పుచప్పుళ్లు, భక్తుల భజనలు, కోలాటాలు ,కత్తి సాము విన్యాసాల మధ్య స్వామి వారు అందంగా అలంకరించిన రథం పై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగారు. దారి పొడవునా భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ రథం వెంట నడిచారు.వీధుల్లోని డాబాలపై నుండి భక్తులు స్వామి వారిపై పూల వర్షం కురిపించారు. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులు, గ్రామస్తుల నడుమ ఈ రథయాత్ర నేత్రపర్వంగా సాగింది. కార్యక్రమంలో కంది శ్రీనివాసరెడ్డి డప్పుకొట్టి ఉత్సాహప రిచారు. ఈ కార్యక్రమంలో జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి , వైస్ చైర్మన్ విలాస్ , డైరక్టర్లు , ఆలయ కమిటీ చైర్మన్ రుకేష్ రెడ్డి , పాలక వర్గ సభ్యులు , స్థానిక కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**వెంకటాపూర్ మండలంలో బుర్గుపేట గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి రామకిష్టాపూర్ వరకు 150.00 లక్షల నిధుల అంచనతో రోడ్డు ప్రత్యేక మరమ్మత్తులు పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమములో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదిత రులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన మండల అధ్యక్షుడు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**మంగపేట మండలం లో రమణక్కపేట గ్రామనీకి చెందన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మంచాల నరేందర్ గారు తన వ్యక్తిగత పనుల మీద బైక్ పైన మంగపేట వెళ్తున్న క్రమంలో అటుగా వచ్చిన ఒక ద్విచక్ర వాహనం బలంగా మంచాల నాగేంద్రబాబు బైక్ ని ఢీ కొట్టడంతో గాయాలు కాగా హాస్పటల్ లో చికిత్స చేసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాగేంద్రబాబు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ , మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, తదితరులు పాలుగోన్నారు

## ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలి



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**రాష్ట్రంలో ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినయవ్ అధికారులకు ఆదేశించారు బుధవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కళాకారులచే ప్రజాపాలన కళా యాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పంచిందని దీనికై ఏర్పాట్లు చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ అందజేత

**- మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి**



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 20 :**కుబీర్ మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే నివాసం లో కుబీర్ మండలంలోని దొడర్నా ఒక తండాకు చెందిన చౌహన్ సతీష్ కు సుమారు 60000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందించడం జరిగింది.చెక్కు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ తూమ్ రాజేశ్వర్, జడ్పీటీసీ శంకర్ చౌహన్ మాజీ ఏఎంసి చైర్మన్ సంతోష్, మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, చిన్నాన్న, కళ్యాణ్, సాయినాథ్,జాదవ్ శంకర్, గణపతి, చౌహన్ బిక్కు, వసంత్, అంద్దు,మోహన్, శింగ, చౌహన్ బలవంత్, రాథోడ్ శ్యామ్ రావు, రాథోడ్ ఉల్లాష్, రాథోడ్ బాలు, రాథోడ్ నందా, రాథోడ్ వెంకట్, ఆడే గంగారాం రంగారా వు,కిషన్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## హత్యాయత్నం కేసులో ఒకరికి మూడేళ్లు జైలు శిక్ష



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**హత్యయత్నం కేసులో ఒకరికి మూడేళ్లు జైలు శిక్ష పడింది బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపిన వివరాలు మేరకు నర్సాపూర్ (జి) మండల కేంద్రానికి చెందిన భోజన మధ్య తాగడానికి డబ్బులు ఇవ్వడం లేదని కోపంతో తన కోడల్ని హత్యాయత్నానికి ప్రయత్నించగా కేసు నమోదయింది న్యాయమూర్తి అసిస్టెంట్ సెషన్స్ శ్రీనివాస్ 3 ఏళ్ల శిక్ష,1000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు

## చండి యోగంలో పాల్గొన్న బిజెపి నేతలు

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో కొనసాగుతున్న శ్రీ వైష్ణవ ఆయత చండి విశ్వశాంతి మహాయోగ మహొత్సవం బుధవారం నాటికి 11వ రోజుకు చేరింది కాదా నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి చండీ హొమంలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ చండి యోగంతో ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. వీరి వెంట భూమయ్య స్థానిక బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సావాలు

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**జిల్లా గ్రంథాలయం పుస్తక పటనంతోనే విజ్ఞానాన్ని పెంచు కోవచ్చని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ అన్నారు, నిర్మల్ జిల్లా కేంద్రంలోని 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించా రు. వారం రోజులపాటు నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ఇందులో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జున్ మంద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న కలెక్టర్ కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ

### - జిల్లా కలెక్టర్ సంతోష్



జోగులాంబ గద్వాల మన వెలుగు ) నవంబర్ 20 :సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి పరిస్థితులను తెలుసుకోవడానికి బీసీ కమిషన్ చైర్మన్ వారి సభ్యులు ఈనెల 22న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని సమస్త వెనుకబడిన తరగతుల ప్రజానీకం బీసీ కమిషన్ బృందానికి ఆయా కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాలను అందజేయవలసినదిగా కోరారు. వ్యక్తులు నమోదుత మరియు నమోదు కాని సంఘాలు తమ వాదనలకు మద్దతుగా తమ వద్ద ఉన్న సమాచారం, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని అన్నారు. దరఖాస్తు దారులు ధ్రువీకరణ అపీడవిడ్ 20 రూపాయలు, నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై 6 పత్రాలను సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ నోటిఫికేషన్ కు సంబంధించి పూర్తి సమాచారం https://www. telangana.gov.in అనే వెబ్ సైట్ పై ప్రకటన లభ్యంగా ఉంటుందని తెలిపారు.

## ఖానాపూర్ అడవుల్లో పెద్దపులి సంచరం



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**ఖానాపూర్ అడవుల్లో పెద్దపులి సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఫారెస్ట్ అధికారులు అడవిలో ఏర్పాటు చేసిన కెమెరాల్లో పులి సంచరిస్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో ఖానాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. ఒంటరిగా ఎవరూ అడవిలోకి వెళ్లొద్దని, సాయంత్రం త్వరగా ఇండ్లకు చేరుకోవాలని చూసుకోవాలని సూచించారు. అటవీశాఖ అధికారుల హెచ్చరికతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు. పెద్ద పులి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందేమోనని భయపడుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి పులిని బంధించాలని కోరుతున్నారు.

## జమాతే ఉల్మా ఎ హింద్ ఆధ్వర్యంలో కంది శ్రీనివాసుకు ఆత్మీయ సత్కారం



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 20 :**ఆదిలాబాద్ అభివృద్ధికి అంతా కలిసి పని చేద్దామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.86 లక్షల నిధులతో మసీదులు , కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధి కోసం నిన్న మైనారిటీ పెద్దలకు, నాయకులకు ప్రొసీడింగ్స్ కాపీస్ అందించిన సందర్భంగా బుధవారం సాయంత్రం పట్టణంలోని బొక్కల గూడ లో గల జమాతే ఉల్మా ఎ హింద్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.మైనారిటీల కోసం తన వంతు కృషి చేస్తున్న కంది శ్రీనివాస రెడ్డి ని సంఘ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల కోసం మరికొన్ని నిధులు తెచ్చేందుకు ప్రయత్నిస్తానన్నారు.ఏ సమస్య ఉన్నా ప్రభుత్వ పెద్దల వద్దకు చేర్చి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఆదిలాబాద్ నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. తన సంకల్పానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఉల్మా ఎ హింద్ జిల్లా అధ్యక్షులు మౌలానా అబూబకర్ అహ్మద్ , పట్టణ అధ్యక్షులు మౌలానా అస్లాం , కార్యదర్శులు మౌలానా మన్సూర్ ,మౌలానా అహ్మద్, మౌలానా ముఫ్తీ సుస్మన్ ,మౌలానా కాజీ నదీమ్ , మౌలానా అజీజ్, మౌలానా ముస్తఫా ,ముఫతి యాసీన్ ,ముఫతి ముస్తఫా , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,నాయకులు కిజర్ పాషా,షేక్ ఖలీం,షేక్ నసీమ్,మొహమ్మద్ రఫీక్,సయ్యద్ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అందరికీ ఆటల పోటీలు

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 20 :**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2004 సందర్భంగా ములుగు జిల్లాలోని దివ్యాంగులందరికీ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని. ఈ క్రింద తెలిపిన జిల్లా స్థాయి ఆటల పోటీలు ఈ నెల 23న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం ములుగులో నందు జరుగు తుందని.ఆసక్తి గల దివ్యాంగులు ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హాజరు కావాలని. జిల్లాలోని దివ్యాంగులందరికీ జూనియర్స్ (10-17) వయస్సు సీనియర్స్ (18-54) వయస్సు విభాగా లలో ఆటల పోటీలు నిర్వహించబడునని, ఇట్టి ఆటల పోటీలలో పాల్గొని దివ్యాంగులు సదరం మరియు ఆధార్ కార్డు తీసుకొని రాగలరని, ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపబడునని, ఆసక్తి ఉన్న దివ్యాంగులు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఇత ర వివరాలకు కొరకు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ములుగు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# ఉపాధి హామీ ఉసురు తీస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. గత పదేళ్ళుగా ఉపాధి హామీ పనులుకు సరిపడా బడ్జెట్ కంటే కూడా అదనంగా నిధులు సమకూర్చామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మన రాష్ట్రంలో ఉపాధి హామీ ద్వారా పల్లెలకు పండుగ తేవాలని, గ్రామ పంచాయితీలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే రోజు 13 వేలకు పైగా పంచాయితీలలో గ్రామ సభలు జరిపి గిన్నిస్ బుక్ రికార్డు వైపు పయనిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఊదరగొట్టారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టం ఉసురు తీస్తున్నాయని ప్రజలలో పని చేసే సంఘాలు వాపోతున్నాయి. ఉపాధి హామీ ద్వారా వ్యవసాయ పనులకు కూలీలు దొరకడంలేదని, పైగా వారు సోమరిపోతులుగా మారుతున్నారని, ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని గ్రామీణ సంపన్నులు మరో వాదన చేస్తున్నారు. పై వాదనలను ఒకసారి పరిశీలించి వాస్తవాలేమిటో చూద్దాం.వామపక్ష పార్టీల ప్రోద్భలంతో 2005 యుపిఎ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. కోట్లాది మంది గ్రామీణ పేదలకు పనుల్లేని సమయంలో వలసలు నివారించడానికి ఉన్న ఊళ్ళోనే ప్రతి కుటుంబానికి ఏడాదికి 100 రోజులు గ్యారెంటీ పని కల్పించి పట్టెడన్నం పెట్టడానికి ఈ చట్టం తెస్తున్నాము. తద్వారా ఉపాధి కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం తప్ప భారీ ఆస్తులు కూడబెట్టడం కోసం కాదని చట్టంలో పొందుపరిచారు. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ చరిత్రలోనే గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి ఏడాదికి 100 రోజులు పని గ్యారెంటీ కల్పిస్తూ తెచ్చిన మొట్టమొదటి చట్టం ఇదే.ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు కొంత తగ్గాయి. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం పెంచుకోవటానికి దోహదపడింది. పేదల కొనుగోలు శక్తి పెరిగింది. అంతిమంగా పేదలకు బేరమాడే శక్తిని ఈ చట్టం కల్పించింది. ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏటేటా బలహీన పరుస్తూ వస్తున్నది. కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం, భారీ స్థాయిలో జాబ్‌కార్డులు తొలగించడం, చేసిన పనికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం, రెండు పూటలా పని చేయాలనడం, ఆన్‌లైన్ మస్టర్ విధానం పెట్టడం, సమ్మర్ అలవెన్స్ ఎత్తివేయడం లాంటివి అనేక షరతులు పెట్టి పేదలే మాకు ఈ పని వద్దు బాబో అనేలా చేసింది. 2020-2021లో ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్‌లో రూ.లక్ష 9 వేల కోట్లు కేటాయిస్తే నేడు రూ. 81 వేల కోట్లకు కుదించింది. 2021లో వేతన రేటు రూ.255 ఉంటే నేడు రూ.305కు పెరిగింది. ఈ లెక్కన పెరిగిన వేతనం ప్రకారం బడ్జెట్‌లో కనీసం లక్షా 30 వేల కోట్లకు పెరగాలి. 2020-21లో దేశ వ్యాప్తంగా పని చేసిన కుటుంబాలు 7.55 కోట్లు ఉంటే 2023లో 4.68 కోట్లకు పడిపోయాయి. 2 కోట్ల 87 లక్షల కుటుంబాలు పని కోల్పోయాయి. 2020-21లో సగటున కుటుంబానికి 52 రోజులు పని కల్పిస్తే నేడు అది 47 రోజులకు పడిపోయింది. 100 రోజులు చేసిన కుటుంబాలు 71,97,090 వుంటే నేడు 44,97,113కు తగ్గాయి. దేశ వ్యాప్తంగా ఒక్క పని దినం కూడా నమోదు కాని పంచాయితీలు 13,467 ఉన్నాయంటే ఉపాధి హామీని కేంద్ర ప్రభుత్వం ఎంత దారుణంగా దెబ్బతీసిందో అర్థమవుతుంది.ఈ మధ్య కాలంలో దేశంలోకెల్లా అత్యధిక జాబుకార్డులు తొలగించిన రాష్ట్రం మనదే. ప్రభుత్వ లెక్కలు ప్రకారం 2020-21లో ఉమ్మడి 13 జిల్లాల్లో 94,91,834 జాబుకార్డులుంటే నేడు 68,52,487కు తగ్గాయి. ఈ నాలుగేళ్ళలో 26,39,347 లక్షల కార్డులు (28 శాతం) తొలగించారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వం జాబుకార్డులు తొలగించలేదని బుకాయిస్తున్నది. ఉదాహరణకు ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా బండ్లపల్లి గ్రామంలో 2020-21లో 770 కుటుంబాలకు 52,949 పని దినాలు కల్పిస్తే అదే గ్రామంలో నేడు కేవలం 34,219 పని దినాలు నమోదయ్యాయి. ఒక్క గ్రామంలోనే 18730 పని దినాలు కోల్పోయారు. ఈ రోజు వేతనం బట్టి లెక్కిస్తే ఒకే గ్రామంలో రూ.56,19,000 లక్షలు కోల్పోయారు పేదలు. చట్టాన్ని ప్రారంభించిన గ్రామం పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన గ్రామాల సంగతి చెప్పవలసిన అవసరం లేదు. కర్నూలు జిల్లా ఆదోని మండలంలో 2021లో 27,583 మందికి జాబు కార్డులుంటే నేడు 20,113 వేలకు తగ్గాయి. కేవలం ఒక్క మండలంలో 7,470 (27 శాతం) కార్డులు తొలగించారు. కాబట్టి ఆదోని ప్రాంతం నుండి భారీ వలసలు పోతున్నారు. ఈ లెక్కలన్నీ పరిశీలించ కుండా గ్రామాలలో పండుగలు చేస్తామన్న ఉప ముఖ్యమంత్రి మాటలు నీటి మూటలు తప్ప వాస్తవాలు కాదు. ప్రారంభంలో ఉపాధి నిధులలో 90 శాతం పేదలకు పని కల్పించడం ద్వారా ఖర్చు చేయాలి. 10 శాతం మాత్రమే మెటీరియల్ కోసం ఖర్చు చేయాలి. అది కూడా యంత్రాలను ఉపయోగించరాదని చట్టంలో పొందుపరిచారు. నేడు ఆ నిబంధనలకు బిజెపి మంగళం పాడి కూలీలు చేసే పనులకు వేతనం తగ్గించి కాంట్రాక్టర్లు, యంత్రాలకు ఉపాధి కల్పించడానికి 10 శాతం నుండి 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ పెంచి పేదల కడుపు కొట్టారు. దీనిని బట్టి ఉపాధి హామీని ఎంత దెబ్బ తీశారో అర్థమవుతుంది. దీనికి ఒక మెట్టు పైకెక్కి మన రాష్ట్ర ప్రభుత్వం 13 వేల పంచాయతీలలో ఒకే రోజు గ్రామ సభలు జరిపి ఇందులో ప్రజల భాగస్వామ్యం లేకుండా%రౌ%ఉపాధి నిధులతో సిమెంటు రోడ్లు, ఆసుపత్రులు ఆర్టికల్చర్‌కు ఖర్చు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం.'ఉపాధి హామీ' పట్ల వ్యతిరేకత కలిగిన గ్రామీణ సంపన్న వర్గాలు చట్టం రావటం వల్ల వ్యవసాయ పనుల్లో కూలీల కొరత ఏర్పడిందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ చట్టాన్ని ఎత్తి వేయాలి లేదా వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయానికి అనుసంధానం చేయటమంటే భూస్వాముల పొలాల్లో ఉపాధి హామీ కూలీలు నాట్లు నుంచి కోతల దాకా పనిచేయాలి. వేతనాలు ప్రభుత్వం ఇచ్చే ఉపాధి నిధులు ద్వారా తీసుకోవాలి. ప్రస్తుతం అన్ని వ్యవసాయ పనుల్లో కూలీల ద్వారా చేసే పనులు తగ్గి యంత్రాలతో చేయిస్తున్నారు. ఈ లెక్కన వ్యవసాయ అనుబంధం అంటే కూలీల కోసం వచ్చిన ఉపాధి నిధులను కాంట్రాక్టర్లకు, పెత్తందార్లకు కట్టబెట్టి కూలీల కడుపుగొట్టడమే.గడిచిన రెండు దశాబ్దాల కాలంలో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వచ్చాయి. గతంలో కుటుంబానికి వ్యవసాయంలో 170 దాకా పని దినాలు ఉంటే నేడు వ్యవసాయంలో 40-50 రోజులకు మించి దొరకటంలేదు. ఈ కారణంగా ప్రతి యేటా లక్షలాది మంది వలసలు పోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలా? వద్దా? అనే విషయాన్ని అధ్యయనం చేయడానికి 2012లో నాటి యుపిఏ ప్రభుత్వం బిజెపి పార్లమెంట్ సభ్యురాలు మిహిర్షా నాయకత్వంలో కమిటీని నియమించింది. ఈ కమిటీ దేశమంతటా పర్యటించి ఇప్పటికే వ్యవసాయానికి అనుబంధంగా భూ అభివృద్ధి, పంట కాలువలు తవ్వడం, చెరువుల పూడిక, గట్లు వేయడం, భూగర్భ జలాలు పెరగడానికి చెక్‌డ్యాంలు లాంటి 28 రకాల పనులు జరుగుతున్నాయి. కాబట్టి వ్యవసాయానికి అను సంధానం చేయనవసరం లేదని పార్లమెంట్‌కు నివేదిక సమర్పించింది. ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆ నివేదికకు తిలోదకాలు ఇచ్చి 10 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌ను 40 శాతం పెంచి యంత్రాలను ప్రవేశ పెట్టడం ద్వారా ఉపాధి హామీ నిధులను కాంట్రాక్టర్లకు కట్టబెట్టాలని చట్టాన్ని సవరించింది. మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పనులకు నిధలు కేటాయించకుండా పేదల కోసం వచ్చిన ఉపాధి హామీ నిధులను సిమెంట్ రోడ్లకు, ప్రభుత్వ భవనాలకు, ఉద్యాన పంటలకు, లైబ్రెరీ భవనాలకు మళ్లించి పేదలకు ద్రోహం చేస్తున్నది.ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ చట్టానికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ఏ మూలకూ చాలడం లేదు. పెరుగుతున్న డిమాండ్, కనీస వేతనాలు దృష్టిలో పెట్టుకుంటే సంవత్సరానికి సుమారు రూ.2 లక్షల కోట్లు అవసరం. రూ.48 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ఈ దేశానికి కోట్ల మందికి అన్నం పెట్టే ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్లు పెద్ద భారం కాదు. అదేవిధంగా 3 లక్షల కోట్లకు చేరుకుంటున్న రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడం లేదు. ఇప్పటికే కనీవినీ ఎరుగని నిరుద్యోగ సమస్య, వ్యవసాయ సంక్షోభం, దారిద్ర్యం, ఆకలి చావులు సంభవిస్తున్న ఈ దేశానికి ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిది. కనుక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని అదే స్ఫూర్తితో అమలు జరిగేలా పోరాడాలి. అంతేగాక, గ్రామాలతో పాటు పట్టణాలకు విస్తరింపచేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి. వీటి సాధన కోసం పెద్ద ఎత్తున పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.

# మహిళల రక్షణకు విస్తృత చర్యలు అవసరం

దేశంతో పాటు మన రాష్ట్రంలో కూడా మహిళలపై, పిల్లలపై అత్యాచారాలు దారుణంగా, జుగుప్సాకరంగా పెరుగుతున్నాయి. వేధింపులు, హత్యలు కూడా అంతకంతకూ ఎక్కువవుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి నవంబర్ 1వ తేదీన మాట్లాడుతూ మహిళల మాన ప్రాణాలకు, రక్షణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహిళల జోలికొస్తే తొక్క తీసి నార తీస్తామన్నారు. సోషల్ మీడియాలో మహిళలను ట్రోల్ చేసిన వారిని సహించబోమని, చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

మూడు సంవత్సరాల పసిపాపను సొంత మేనమామ తిరుపతి జిల్లాలో అత్యాచారం చేసి అమానుషంగా చంపి పాతి పెట్టిన ఉదంతం తాజాగా పత్రికలలో రిపోర్టు అయింది. ఓ పది రోజుల క్రితం బద్వేలులో ప్రేమ పేరుతో ఇంటర్ చదువుతున్న అమ్మాయిపై పెట్రోల్ పోసి కాల్చి చంపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఆ కేసును మరో కేసును కలిపి ఫాస్ట్ ట్రాక్ కోర్టు విచారణకు ఆదేశించామని, ఆడపిల్లలకు రక్షణ కల్పిస్తామని ప్రకటించారు. కొత్త ప్రభుత్వం రాగానే ఈపురుపాలెంలో బహిర్భూమికి వెళ్ళిన అమ్మాయి హత్య చేయబడింది. హోమ్ మంత్రి స్పందిస్తూ నేరస్తులకు షాక్ ట్రీట్మెంట్ ఇస్తామన్నారు. కానీ జరుగుతున్నదేమిటి?ఆకివీడులో (19.8.23న) మద్యం మత్తులో భార్యను నడిబజారులో నరికాడు ఓ తాగుబోతు.కర్నూలు జిల్లా తుగ్గిలి మండలం ఎద్దుల దొడ్డిలో దళిత మహిళపై అత్యాచారం చేసి సెల్ ఫోన్‌తో చిత్రీకరించారు. పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, అరెస్టు చేయడంలో తీవ్ర జాప్యం జరిగింది. దర్శి మండలంలో కులాంతర వివాహం చేసుకున్నారని అతని సోదరిపై దాడి చేశారు.బాపట్ల జిల్లాలో 15 సంవత్సరాల అమర్నాథ్‌ను తగులబెట్టారు. వెల్లటూరులో ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేశారు. చేబ్రోలు మండలం రెడ్డి పాలెం గ్రామంలో దళిత బాలిక హత్యాచారానికి గురైంది. విజయ నగరం జిల్లా రామచంద్రపురం మండలం జీలుగవలసలో ఉయ్యాలలో నిద్రిస్తున్న పాపను సొంత తాత మద్యం మత్తులో లైంగికంగా గాయపరిచాడు.నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో ముగ్గురు మైనర్ పిల్లలు తొమ్మిది సంవత్సరాల బాలికపై అత్యాచారం, హత్య చేసి పెద్దలతో కలిసి శవాన్ని మాయం చేశారు. రాంబిల్లి మండలంలో ఓ వ్యక్తి తొమ్మిదవ తరగతి అమ్మాయిని ప్రేమించానంటూ ఇంట్లోనే చంపాడు. ఆ తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు.ప్రకాశం జిల్లా ముండ్లమూరులో ప్రేమ పేరుతో బాలికను గర్భవతిని చేశాడొకడు. పల్నాడు జిల్లా రామాంజనేయ పురంలో గిరిజన బాలకపై ఎదురింటి వ్యక్తి లైంగిక దాడి చేశాడు.ఏలూరులో దయానంద సరస్వతి హాస్టల్‌లో వార్డెన్ భర్త, స్కూల్ టీచర్ ఆడపిల్లలపై అత్యాచారాలు, వేధింపులకు పాల్పడడం, ఆశ్రమాలు అక్రమాలకు అడ్డాగా ఆడపిల్లల భక్షణ నిలయాలుగా మారడం శోచనీయం.%మహిళలపై జరిగిన అత్యాచారాలు, దాడుల్లో 151 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు నేరస్తులుగా ఉన్నారని పరిశీలనలో తేల్చారు. ఇందులో 16 మందిపై అత్యాచార కేసులున్నాయి. పశ్చిమ బెంగాల్ 25 మందితో మొదటి స్థానంలో ఉండగా మన రాష్ట్రం 21 మందితో రెండవ స్థానంలో ఉంది. ఇలాంటి కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించాలి. వారికి ఎన్నికలలో టిక్కెట్లు ఇవ్వకూడదు. కానీ వారిని రక్షించడానికి పూనుకుంటున్న ఏలికలు ఇవాళ మన నెత్తి మీద ఉన్నారు.కిశోర బాలికలు తమ లైంగిక వాంఛలను నిరోధించుకోవాలని ఇటీవల కలకత్తా హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పు పట్టింది.శరీరాన్ని తాకినా అది వేధింపులు కిందికి రాదని బాంబేలో ఓ మహిళా న్యాయమూర్తి తీర్పు చెప్పారు. మనీషా వాల్మీకి కేసులో, భన్వారీదేవి కేసులో కులం పేరుతో దోషులను తప్పించిన విషయం తెలిసిందే.%యూట్యూబర్ ప్రణీత్ హన్మంతు తండ్రి బిడ్డల గురించి కూడా కాముకత్వంతో వ్యాఖ్యానించడం, దానిపై సినీ నటుడు సాయి ధర్మతేజ్ ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది.మన రాష్ట్రంలో ఎండొమెంట్ మహిళా అధికారి పైన, ముంబయి సినీ నటి పైన, మహిళా మంత్రులు, చివరకు ముఖ్యమంత్రుల భార్యలను సైతం విచ్చలవిడిగా వ్యాఖ్యానించడమే కాదు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ అందజేత

### - మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 20 :**కుబీర్ మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే నివాసం లో కుబీర్ మండలంలోని దొడర్నా ఒక తండాకు చెందిన చౌహన్ సతీష్ కు సుమారు 60000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందించడం జరిగింది.చెక్కు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ తూమ్ రాజేశ్వర్, జడ్పీటీసీ శంకర్ చౌహన్ మాజీ ఏఎంసి చైర్మన్ సంతోష్, మాజీ సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, చిన్నాన్న, కళ్యాణ్, సాయినాథ్,జాదవ్ శంకర్, గణపతి, చౌహన్ బిక్కు, వసంత్, అంద్దు,మోహన్, శింగ, చౌహన్ బలవంత్, రాథోడ్ శ్యామ్ రావు, రాథోడ్ ఉల్లాష్, రాథోడ్ బాలు, రాథోడ్ నందా, రాథోడ్ వెంకట్, ఆడే గంగారాం రంగారా వు,కిషన్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

